RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 18 జనవరి 2026 quicktodaynews.com



## నూతన కార్యవర్గం ఏర్పాటు



**వేములపల్లి, జనవరి 17(క్విక్ టుడే)**

మండలంలోనీ పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా బొజ్జ రాజులు నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని అప్పజెప్పిన ప్రతి పాస్టర్ కి ధన్యవాదాలు తెలుపుతూ, క్రైస్తవుల అభ్యున్నతికి పాటుపడుతూ క్రీస్తు ప్రేమను ప్రకటించడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా ఓ గు నతానియేలు ,సెక్రటరీ తాళ్ల యోహాను ,జాయింట్ సెక్రెటరీ పురాణపు ఏలియా , ట్రెజరీ జవ్వాజి ఆనంద్ ,గౌరవ అధ్యక్షులుగా తాళ్ల యాకోబు, గౌరవ సలహాదారుడు నర్సింగ్ సామేలు, కార్యవర్గ సభ్యులుగా సింగం ఫ్రాన్సిస్, గురజాల జాన్ ఎన్నుకోన్నారు.

## వైయస్సార్ కాలనీలో పలు సమస్యలను పరిశీలిస్తున్న సర్పంచ్ భరత్ గౌడ్



**నార్కట్ పల్లి, జనవరి 17 ( క్విక్ టుడే న్యూస్):**

వైయస్సార్ కాలనీలో ఏర్పడిన నీటి సమస్యను పరిష్కరించే దిశగా సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ శనివారం మోటార్ రిపేర్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంద ఉమా గిరి ప్రసాద్, జిల్లా మహేష్, బకరం జానీ, జాన్ బి చాంద్ పాషా, పెద్దింటి అనిల్, జిల్లా చిన్న, మంద శ్రవణ్ పాల్గొన్నారు.

## కరువు భత్యం బకాయిల చెల్లింపులోని లోపాలను సరిచేయండి - ఏపీటీఎఫ్



**అనంతపురం, జనవరి 17, (క్విక్ టుడే న్యూస్) :**

కరువు భత్యం బకాయిల చెల్లింపులో ఎదురవుతున్న ఇబ్బందులను, సాంకేతిక సమస్యలను పరిష్కరించి ప్రతి ఉద్యోగ ఉపాధ్యాయుడికి కరువు భత్యం బకాయిలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేసింది. అనంతపురం జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు కే నరేష్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కోణంకి అశోక్ కుమార్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు కలిసి జిల్లా ఉప ఖజానా శాఖ అధికారి సిహెచ్ రాణికి కరువు భత్యం బకాయిల చెల్లింపు విషయమై శనివారం వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. డి ఏ బకాయిల చెల్లింపులో వివిధ సాంకేతిక కారణాలతో జిల్లా వ్యాప్తంగా చాలా మండలాలలో సిపిఎస్ ఉద్యోగులకు మరియు ఉపాధ్యాయులకు కరువు భత్యం బకాయిలు ఖాతాల్లో జమ కాలేదని, డి డి వో లు బిల్లును సబ్మిట్ చేసినప్పటికీ వివిధ కారణాలతో ట్రెజరీ అధికారులు బిల్లులను రిజెక్ట్ చేయడం మరియు రిజెక్ట్ చేయబడిన బిల్లులను రీ సబ్మిట్ చేసే అవకాశం కల్పించకపోవడం జరిగింది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సి ఎఫ్ ఎం ఎస్ సైట్ లో పెండింగ్లో ఉన్న లేదా రిజెక్ట్ చేయబడిన బిల్లులను తిరిగి రీ సబ్మిట్ చేయడానికి డిడిఓ లకు అవకాశం కల్పించి ప్రతి ఒక్కరికి అన్ని విడుదల బకాయిలు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు రామకృష్ణ, సూర్యనారాయణ, రంగనాయకులు , రాష్ట్ర కౌన్సిలర్లు పుల్లయ్య, జే వెంకటేషులు, శివారెడ్డి, మదన్మోహన్, ఓబులేసు, సూరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు గురురాజు, నాగేంద్ర ప్రసాద్, తిప్పేస్వామి, ఎస్ ఓబన్న, నాగరాజు, ఎల్లప్ప, గోవర్ధన్, ఆంజనేయులు, పర్వతయ్య, వన్నూరప్ప, మోహన్ రెడ్డి, పవన్ కుమార్, శ్రీపతి రావు,రాజేంద్ర, నాగభూషణ, కలిముల్లా, నరసింహమూర్తి, వాసు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు కొలిచిన


# కొంగు బంగారం శ్రీ గంగమ్మ తల్లి

కొన్ని యేండ్ల క్రీతం వేములపల్లి,బుగ్గబాయి గూడెం మధ్య గల పాలిమేరలో నిలిచినా గంగమ్మ తల్లి

యాదవుల ఆరాధ్య దైవంగా ఈ సంవత్సరం పీబ్రవరి 1,2న ఘనంగ జాతర నిర్వహణ

యాదవులే కాకుండా కుల,మత బేధాలు లేకుండా జాతరలో పాల్గొనడం విశేషం



**వేములపల్లి, జనవరి 17(క్విక్ టుడే)**

వందల యేండ్ల నుంచి కొలిచిన భక్తులకు కొంగు బంగారంగ విరాజిల్లుతు యాదవకుల భాంధవులకు ఇలవేల్పుగ నిలిస్తూ వస్తుంది వేములపల్లి,బుగ్గబాయి గూడెం పొలిమేర మధ్యలో నార్కెట్ పల్లి-అద్దంకి హైవే వెంట గల శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం.గుడి చరిత్ర పై స్థానికులు వివరిస్తూ కాకతీయుల కాలం కంటే ముందు రోజుల్లో గ్రామానికి చెందిన యాదవులు కొంతమంది తమ పశువులను మేపుకుంటూ ఉండగ అక్కడే ఉన్న రాళ్ల గుట్ట చెరికలో(గుహ)నీటి బుడగగ నిలిచినట్టు పశువులు మేపుకుంటున్న వకరికి పూనకం వచ్చి చెప్పడంతో వారు చెరికలోకి(గుహ)వెళ్ళి చూడగ అక్కడ నిలిచిన అమ్మవారి రుపాన్ని చూసిన వారు అప్పటినుండి యాదవుల కుల దైవంగ కొలవడం మొదలు పెట్టారని చరిత్ర.చెరికలో నిలిచిన గగమ్మ తల్లి రూపాన్ని బయటకు తీసుకురా రావడం వారి వల్ల కాకా పోవడంతో వారు చెరిక(గుహ)బయట అమ్మవారి రూపాన్ని ప్రతీష్టించి పూజలు మొదలు పెట్టడం జరిగిందని చెప్పుకోచ్చారు.అప్పటినుండ రెండు సంవత్సరాల కొకసారి అమ్మవారి జాతర నిర్వహించడం జరుగుతుందన్నార.ఇట్టి జాతరకు స్థానిక ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల మరియు దూర ప్రాంతాలకు చెందిన భక్తులు కుల,మత బేధాలు లేకుండా పాల్గొనడం విశేషమన్నారు. నీటి బుడగగా గంగమ్మ అమ్మవారు నిల్చోవడంతో కరువుకాలంలో అట్టి నీటి బుడగలోనుండి వచ్చిన నీరు సమీమా గ్రామంలో ఉన్న ఒక బాయి లోకి ప్రవహించి గ్రామ ప్రజల దాహార్తి తీర్చడంతో అట్టి భాయికి బుగ్గబాయి గ పిలవబడేది అని ఆ పేరునే బుగ్గబాయి గూడెం గ నామకరణం చేయబడ్డది అని చరిత్ర తెలిసిన వారు చెప్పుకొచ్చారు.అమ్మవారికి తెలుచూరి వంశానికి చెందిన కుటుంబికులు పూజలు నిరాహిస్తూ వస్తున్నారు.అమ్మవారి జాతరను ఈ సంవత్సరం(2026)పీబ్రవరి 1,2 తారీఖున నిర్వహిస్తునట్టు గుడికి సంబందించిన యాదవ పెద్దలు చెప్పుకొచ్చారు.అమ్మవారి గుడికి పెద్ద గొల్లలుగా బుగ్గబాయి గూడెం కు చెందిన రేఖ కృష్ణ మూర్తి, వేములపల్లి గ్రామానికి చెందిన చిర్ర విరస్వామి కొనసాగుతున్నారు. ఇంతటి చరిత్ర కలిగిన అమ్మవారి గుడి ప్రాంతం అబివృద్ధికి నోచుకోక పొవడం చొచనీయం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న, ప్రతి నిత్యం భక్తులు వస్తున్న గుడికి ఘన చరిత్ర కలిగి ఉన్న గుడి చుట్టూ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక పోవడంతో అక్కడికి వచ్చే భక్తులకు, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు విస్మయానికి గురించేస్తుంది. ఇకనైన రాజకీయా నాయకులు, అధికారులు స్పందించి గుడి అభివృద్ధి కోసం చేయూత నివ్వాలని కోరుకుంటున్నారు.

# హ్యాట్రిక్ దిశగా వేణుగోపాల్ రెడ్డి

**41 వ వార్డు లో 3 వ సారి విజయం దిశగా కేసాని వేణుగోపాల్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి నల్గొండ కార్పొరేటర్ అభ్యర్థిగా?**

**నల్గొండ జిల్లా బ్యూరో జనవరి 17 (క్విక్ టుడే న్యూస్)**

నల్గొండ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనంగు శిష్యునిగా రాజకీయాలలో ముద్ర వేసుకొని 41 వ వార్డులో రాణిస్తున్న కేసాని వేణుగోపాల్ రెడ్డి 20 సంవత్సరాల నుండి రాజకీయాలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి శిష్యునిగా కాంగ్రెస్ పార్టీలో తనవంతు కృషి చేస్తూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి అనంతరం 41 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన మొదటి దఫ విజయ దుందుబి మోగించడం జరిగింది 2015 వ సంవత్సరంలో మొదటిసారి కౌన్సిలర్గా పోటీ చేసి 35 ఓట్లతో గెలుపు పొందడం జరిగింది రెండవసారి 2020 లో ప్రజల అభిమానం చురగొని 200 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది అదేవిధంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 41 వ వార్డులో భారీ మెజార్టీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా 2024 పార్లమెంట్ ఎన్నికలలో 41 వార్డులో కూడా భారీ మెజార్టీ ఇవ్వడం జరిగింది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి నమ్మిన బంటుగా ఉంటూ ప్రజల ఆధార అభిమానాలు చూరగొని నిత్యం వార్డు సమస్యల మీద పనిచేస్తూ వార్డులో ఉన్నటువంటి సమస్యలు పూర్తిస్థాయి అవగాహనతో ఎ సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తూ నిత్య కృషి వలుడు కేసాని వేణుగోపాల్ రెడ్డి నల్గొండ మున్సిపాలిటీలో తనదైన రాజకీయ ముద్ర వేసుకొని 41 వ వార్డు ప్రజల అభిమానం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందడం విశేషం 41 వ వార్డులో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం మరోవైపు నడిపిస్తూ పేద ప్రజల పాలిట దేవుడయ్యాడు అన్నా అంటే నేనున్నా అంటూ ఇంటికి పెద్ద దిక్కుగాపేద ప్రజలు ఎవ్వరు కూడా ఆస్పత్రిలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఆస్పత్రిలో ఉన్న వార్డు సభ్యులను సందర్శించి పరామర్శించి ఆర్థిక సాయంతో పాటు తనకు మించిన సాయాన్ని చేసే వ్యక్తిగ గుర్తింపు పొందడం అనేది ప్రజలు మారవాలేని అంశం

**వార్డులో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు**

**1)అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు**

**2) గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు**

**3) సబ్సిడీ గ్యాస్ లబ్ధిదారులకు**

**4) అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు**

**5) బర్త్ సర్టిఫికెట్లు/డెత్ సర్టిఫికెట్లు**

**6) పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు ఏమైనా కూడా పరిష్కారం కోసం**

**అభివృద్ధి కార్యక్రమాలు**

**1) డ్రైనేజీ మరమ్మత్తు**

**2) రోడ్ల మరమ్మత్తులు**

**3) స్ట్రీట్ లైట్లు**

**4) కాలాను గుణంగా వచ్చే సమస్యల నివారణ**

**5) కుక్కల నివారణ చర్యలు**

**6) దేవాలయ నిర్మాణం కోసం తనవంతు సహాయం**

**7) వార్డు పరిధిలోని పార్క్ నూతన నిర్మాణం**

నిరంతరం చేస్తూ వార్డులో ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యుని లాగా కలిసిమెలిసి ఉంటూ చిన్న చితక ముసలి ముతక అని వయసుతో సంబంధం లేకుండా తన మనసులో ఎంత బాధ ఉన్నా పెదవులపై చిరునవ్వుతో మంచితనంతో అందరిని పలకరించే కేసాని వేణుగోపాల్ రెడ్డిని మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించుకొని 41 వార్డును అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషిచేస్తామని స్థానిక వార్డు ప్రజలు క్విక్ టుడే దిన పత్రిక ప్రతినిధితో తెలిపారు



కేసాని వేణుగోపాల్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్
41 వ వార్డు మాజీ కౌన్సిలర్

## బీసీ జెఏసి ఆధ్వర్యంలో

# సర్పంచుల సన్మాన సభను జయప్రదం చేద్దాం

**కల్నల్ డాక్టర్ బిక్షపతి, గౌరవ అధ్యక్షులు జనగామ జిల్లా బీసీ జెఏసి**

**జనగామ, జనవరి 17 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా కేంద్రంలో బీసీ జెఏసి ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో నూతనంగా గెలిచిన బీసీ ఎస్సీ ఎస్టీ సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానిచే కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనీ బీసీ జెఏసి గౌరవ అధ్యక్షులు కల్నల్ డాక్టర్ బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా బీసీ జెఏసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారి జనగామ జిల్లా బీసీ జెఏసి ఆధ్వర్యంలో చేస్తున్న సభ కావున జనగామ బిసి ఎస్సి ఎస్టి సర్పంచ్ ఉప సర్పంచ్ లు అందరూ పాల్గొనాలని బీసీ జెఏసి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎంపీ ఆర్ . కృష్ణయ్య మంద కృష్ణ మాదిగ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్ ,పొన్నాల లక్ష్మయ్య ,బీసీ రాష్ట్ర నేత హాజరు కానున్నారు కావున పెద్ద ఎత్తున పాల్గొనాలనీ తెలిపారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ కన్వీనర్లు జాయ మల్లేష్, మంగళంపల్లి రాజు, పండగ హరీష్, కట్ల సదానందం, పాశం శ్రీశైలం, కుమార్ యాదవ్ , ప్రశాంత్ యాదవ్, దిగోజు సాంబచారి, లింగాల ఘనపురం మండలం అధ్యక్షులు చౌదరిపల్లి శేఖర్, గంగా భవాని, నల్ల రాహుల్, చిర్రా వీరస్వామి, మామిండ్ల అంజన్న షాడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
EDITORIAL
QUICK TODAY
ఎడిటోరియల్
quicktodaynews.com
ఆదివారం 18 జనవరి 2026


# సంపాదకీయం

## ప్రాంతీయ ఉద్రిక్తతలకు తీవ్రమైన అవకాశాలు !

ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్‌ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డీ కరిచింది. సిఐఎ గుప్పిట తెలియ కుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మెత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సవిరీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిరదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్‌నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్‌ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్‌లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్టు కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు. ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్తితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలగి పోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

# పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

### మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని








**కోల్‌కతా, జనవరి17:**
భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.వీరీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్‌ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

### గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం
### గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన
### 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న చంద్రబాబు
### గ్రీన్ అమ్మోనియా ఓ మైలు రాయి అన్న పవన్ కళ్యాణ్






**కాకినాడ, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):**
గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు అనినారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.వీరీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం అన వివరించారు. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం అని పవన్ అన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ సిద్ధం

### సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
### మున్సిపల్ పోరులోనూ బీజేపీ హవా చాటుతాం
### రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా

**హైదరాబాద్, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):**
రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు విరీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రావిరీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢల్లీ వెళ్లడం, తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రాంతాల్లో నాయకులు అక్కడే ఉండాలని, బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

## జిల్లాలో పురపాలక ఎన్నికల హీట్

### నేతల్లో మొదలైన కోలాహలం

**మహబూబాబాద్, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):**
జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పురపాలక ఎన్నికలకు త్వరలో షడ్యూల్ వెలువడనుండడంతో పాటు, రిజర్వేషన్లు కూడా కొలిక్కి వచ్చాయి. దీంతో పట్టణాల్లో సందడిమొదలయ్యింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల పురపాలక సంఘాల్లో సామాజిక వర్గాల వారీగా వార్డుల సంఖ్య కోటాను ప్రకటించింది. దీంతో ఆశావాహులు ఏ వార్డులు ఏ కేటగిరికి రిజర్వు కావచ్చు అంటూ అంచనాలు వేస్తున్నారు. దీంతో పట్టణాల్లో సర్వత్రా వార్డుల రిజర్వేషన్లపై చర్చకొనసాగుతుంది. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పురపాలక సంఘం అధికారులు కూడా వార్డుల రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తులు చేసి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందించినట్లు సమాచారం. సమావేశాలు.. సంప్రదింపులు వార్డు కౌన్సిలర్లు, ఛైర్మన్లు/ఛైర్‌పర్సన్‌ల రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ ఇప్పటికే ప్రధాన పార్టీల నాయకులు ఆశావాహుల నుంచి పేర్లను తీసుకోవడంతో పాటు గెలుపు గుర్రాలు ఎవరనే అంశాలపై దృష్టి సారించారు. చర్యలు చేపట్టారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇటీవల మహబూబాబాద్, డోర్నకల్‌లో పర్యటించి అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించి పట్టణంలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశంచేశారు. గత నెలలో బిఆర్స్ నేత కేటీఆర్ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాజరై పురపాలికల్లో కూడా భారాస విజయం సాధించేందుకు సమష్టి కృషి చేయాలంటూ ముఖ్యనేతలకు సూచించి ఉత్సాహాన్ని నింపారు. భాజపా నాయకులు సైతం జిల్లా, పురపాలక సంఘాలవారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా పోటీకి మేము సై అంటూ వార్డుల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం 18 జనవరి 2026

quicktodaynews.com



## చెరువుగట్టు దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుబ్బారెడ్డి సత్తి





నార్కట్ పల్లి, జనవరి 17 ( క్విక్ టుడే న్యూస్):

మండల కేంద్రంలోని న్యూ వివేరా హెూటల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుబ్బారెడ్డి సత్తి. కుటుంబ సమేతంగా చెరువుగట్టు దేవస్థానానికి విచ్చేసిన సందర్భంగా నార్కట్పల్లి మండల తాసిల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు న్యూ వివేరా హెూటల్ లో ఘనంగా సన్మానించారు. చెరువుగట్టు దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన సుబ్బారెడ్డి సత్తి. పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు, దేవాలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్.ఐ.కే నాగరాజు, నార్కట్ పల్లి ఎస్సై విష్ణుమూర్తి, ఆలయ ఈవో మోహన్, రాంబాబు, సెంట్రల్ నజీర్ డిస్ట్రిక్ట్ కోర్ట్, నల్లగొండ జగదీష్, సీనియర్ సహాయకులు డిస్టిక్ కోర్టు నల్గొండ, ఆర్ ఐ. తరుణ్ పాల్గొన్నారు.

## రాజాం గ్రామంలో ముగ్గుల పోటీల సందడి




బుచ్చయ్యపేట, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):

బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామంలో గత 90 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సీతారాములవారి తీర్థ మహెూత్సవ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మరిశా శ్రావణ్ గారు పాల్గొన్నారు. ఈ బహుమతులు విరాళం ఇచ్చిన వారు కోట చిరంజీవి, కారిశెట్టి మోహన్ రావు (అమరావతి దాబా) వారు అందించారు. మరిశా శ్రావణ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఈ యొక్క సాంప్రదాయం కన్నులు విందుగా ఉందని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వారు, యువకులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు





జనగామ, జనవరి 17 (క్విక్ టుడే న్యూస్):

జనగాం జిల్లా లింగాల గణపురం తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జనగామలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగాం జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి మాట్లాడుతూ మల్లన్న ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి అవ్వాలని పేదవారి బతుకులు మార్చాలని ఆశిస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం అనునిత్యం తపన పడే మల్లన్న ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొని ఎమ్మెల్సీ గా ఎన్నికై ప్రజలకోసం తన గళం గట్టిగా విప్పుతున్నాడని, మల్లన్న నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని అయన అన్నారు. కార్యక్రమం లో లింగాలఘణపురం పార్టీ అధ్యక్షులు శాద నరేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సిములు, కేమిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ పెడ్ మా కే నామ్ స్ఫూర్తితో ధర్మవరంలో వృక్షారోపణ చేయనున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**హరిత ధర్మవరం -- స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా 10,000 చెట్ల నాటే వృక్షారోపణ కార్యక్రమం**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం జనవరి 17, (క్విక్ టుడే న్యూస్) :

ధర్మవరం పట్టణం ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో ఆదివారం హరిత ధర్మవరం -- స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 చెట్లను నాటే మహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రారంభించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రేరణతో దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వాముల్ని చేసే ఉద్దేశంతో ప్రారంభించిన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమ స్ఫూర్తితో, అదే భావజాలాన్ని ధర్మవరం నియోజకవర్గంలో విస్తృతంగా అమలు చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతి పౌరుడు తన తల్లి పేరుతో ఒక చెట్టు నాటి, పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ప్రకృతితో భావోద్వేగ బంధాన్ని పెంపొందించుకోవాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన జీవన విధానం అందించాలంటే నేటి తరమే చెట్లు నాటి ప్రకృతిని సంరక్షించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ధర్మవరం నియోజకవర్గాన్ని హరితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ 10,000 చెట్ల నాటే కార్యక్రమంలో పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు,



కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారుల వెంట, ప్రజా ప్రాంగణాల్లో మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించామని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రజలతో కలిసి తీసుకుంటామని మం త్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ధర్మవరం నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. హరిత ధర్మవరం -- స్వచ్ఛ ధర్మవరం అనే నినాదంతో ప్రారంభమవుతున్న ఈ కార్యక్రమం, ధర్మవరం నియోజకవర్గాన్ని పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిపే దిశగా ఒక కీలక అడుగుగా నిలవనుందని మంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.

## నేడే సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటనను విజయవంతం చేయాలి

**మండల కాంగ్రెస్ నాయకులు జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి**

పాలేరు జనవరి 17 క్విక్ టుడే న్యూస్

పాలేరు :.తిరురుమలాయపాలెం జనవరి 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయన పర్యటనను ఘనంగా విజయవంతం చేయాల్సిందిగా మండల కాంగ్రెస్ నాయకులు జూపేడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖమ్మం జిల్లా అభివృద్ధికి




ఎంతో కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ఈ పర్యటన దోహదపడుతుందన్నారు. పాలేరు నియోజకవర్గంతో పాటు జిల్లావ్యాప్తంగా రైతులు, మహిళలు, యువతకు సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు ఈ పర్యటన ద్వారా లభించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాకు కొత్త అభివృద్ధి ప్రణాళికలు, కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం పర్యటనను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని వనవాసం నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసి సీఎం పర్యటనను చారిత్రాత్మకంగా నిలిపేలా అందరూ కృషి చేయాలని తిరుమలాయపాలెం మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలిస్తున్నట్లు ఆయన కోరారు.

## సుబ్లేడు గ్రామంలో సీఎం కప్ క్రీడా పోటీలు

**జనవరి 21, 22 తేదీల్లో నిర్వహణ**

పాలేరు జనవరి17 క్విక్ టుడే న్యూస్

పాలేరు :.తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో జనవరి 21, 22 తేదీల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతిబిబి సుమన్ రెడ్డి తెలిపారు. సుబ్లేడు, ఇస్లావత్ తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, మహందాపురం గ్రామాలకు చెందిన ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని నిర్వాహకులు వెల్లడించారు. ఈ క్రీడా పోటీలు జనవరి 21 మరియు 22 తేదీల్లో సుబ్లేడు గ్రామంలో జరగనున్నాయి. పాల్గొనదలచిన క్రీడాకారులు ఎటువంటి రుసుము లేకుండా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. ఈ పోటీలు గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యువతను ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ప్రోత్సహించడంతో పాటు గ్రామస్థాయిలో క్రీడలకు ప్రాధాన్యం పెంచడమే సీఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువజన సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

**లాటరీ ద్వారా ప్రకటించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి**






మేడ్చల్ కలెక్టరేట్, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):

త్వరలో జరుగబోయే ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికలకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసి ప్రకటించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి , డీఆర్ఓ హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమావేశమయ్యారు. ఈ సందఅబశ్రీశ్రీర్భంగా ఎల్లంపేట్ 24 వార్డ్ లు, మూడుచింతలపల్లి 24 వార్డ్ లు, అలియాబాద్ 20 వార్డుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను ప్రణాళికా శాఖ వారు ఆమోదించిన సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్మెంట్, పొలిటికల్, కాస్ట్ (ఎస్ఈఈఈపీసీ) సర్వే, 2024 ననుసరించి లాటరీ పద్ధతిన రిజర్వేషన్ల వివరాలను కలెక్టర్ ప్రకటించారు. ఇందుకు సంబంధిశీచిన గెజిట్ ని విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగామ కుమ్మరి సంఘం
# నూతన కార్యవర్గం ఎన్నిక





**జనగామ, జనవరి 17 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ పట్టణ స్థానిక కుమ్మరి సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా తాడూరు కేశవులు అధ్యక్షులుగా నిడిగొండ కృష్ణ ప్రధాన కార్యదర్శిగా పాల బిందల రమేష్ కోశాధికారిగా కొర్నపాక సత్య కుమార్ ఉపాధ్యక్షులుగా నిడిగొండ విజయకుమార్ సహాయ కార్యదర్శిగా పాల బిందల రాజు గౌరవ సలహాదారులుగా నిడిగొండ రాములు, శ్రీనిడిగొండ ముత్యాలు, ఇతర కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులను సభ్యులందరూ అభినందించారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇచ్చారు.

## కోడిపందాల స్థావరంపై
# పోలీసుల మెరుపు దాడులు
### 10 మంది అరెస్ట్



**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ ), జనవరి 17, (క్విక్ టుడే న్యూస్) :**
ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దన్నగారిపల్లి గ్రామంలో శనివారం రాత్రి కోడిపందేల స్థావరంపై పోలీసులు మెరుపు దాడులు చేసినట్లు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో పదిమందిని అరెస్టు చేసి వారి నుండి 32,810 నగదు, అలాగే ఏడు సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్నం ఎస్సై మహమ్మద్ అర్షద్, సిబ్బంది పాల్గొన్నారు

# ములుగు వార్డుల రిజర్వేషన్లు ఖరారు




**ములుగు, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):**
ములుగు మున్సిపాలిటీలో వార్డులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల సమక్షంలో కలెక్టర్ దివాకర్ టీఎస్ రిజర్వేషన్లను వెల్లడిరచారు. వార్డుల వారీగా రిజర్వేషన్లు..ఎస్టీ: 1వ వార్డు(మహిళ), 20వ వార్డు (జనరల్) ఎస్సీ: 2వ వార్డు (మహిళ), 5వ వార్డు(జనరల్), 13వ వార్డు (జనరల్)బీసీ: 11వ వార్డు (జనరల్), 15వ వార్డు (మహిళ ), 17వ వార్డు (జనరల్), 18వ వార్డు (మహిళ), 6వ వార్డు (జనరల్) ఇతరులు: 3వ వార్డు (మహిళ ), 4వ వార్డు (మహిళ), 7వ వార్డు (జనరల్), 8వ వార్డు (మహిళ), 9వ వార్డు (మహిళ), 10వ వార్డు (మహిళ), 12వ వార్డు (జనరల్), 14వ వార్డు (మహిళ ), 16వ వార్డు (జనరల్ ), 19వ వార్డు (జనరల్)కు రిజర్వేషన్ అయ్యాయి.

## శ్రీకృష్ణ దేవరాయల
# పరిపాలనా కాలం స్వర్ణయుగం

### - బలిజ సంరక్షణ సమితి
### ముదిగుబ్బలో ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయ జయంతి వేడుకలు



**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), జనవరి 17, (క్విక్ టుడే న్యూస్) :**
శ్రీకృష్ణ దేవరాయల పరిపాలనా కాలం ఒక స్వర్ణయుగమని బలిజ సంరక్షణ సమితి నాయకులు పేర్కొన్నారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో విజయనగర సామ్రాజ్య వైభవానికి ప్రతీకగా నిలిచిన మహా సామ్రాట్ శ్రీ కృష్ణ దేవరాయుల జయంతి వేడుకలను బలిజ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా ముదిగుబ్బ రైల్వే స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ దేవరాయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘానికి చెందిన పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్లాస్టిక్ వినియోగం నివారణ లక్ష్యంగా ఎకో బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలతో పాటు సేవా కార్యక్రమంగా డాక్టర్



జి. బాలకృష్ణ రాయల్, భాను మెడికల్ స్టోర్ సహకారంతో బలిజ సోదరుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఈసీజీ, 2డీ, ఎకో, జీఆర్బీఎస్ పరీక్షలతో పాటు గుండె సంబంధిత వ్యాధులపై ఉచిత కార్డియాక్ కన్సల్టెన్సీ అందించారు. ముదిగుబ్బ మండలంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బలిజ సోదరులు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా పొడరాళ్లపల్లి గ్రామానికి చెందిన గుర్రం మహిదర్ యోగా విభాగంలో జాతీయ స్థాయికి ఎంపిక కావడాన్ని గుర్తించి అభినందించారు. అలాగే కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న పద్మ సంయుక్త ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా బలిజ సంఘం కోసం విశేషంగా కృషి చేసిన డాక్టర్ గోవింద్‌ను ఘనంగా సన్మానించారు. బలిజ సంరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయులు చూపిన ధర్మపాలన, ప్రజాహితం, సేవా భావనలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# ఆర్టీసీ బస్సులను వినియోగించుకోండి

### కొత్త బస్సులకు మంత్రి అచ్చన్న ప్రారంభం

**శ్రీకాకుళం, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):**
ప్రజలు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివఅద్ధి మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం టెక్కలిలో పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను పూజలు నిర్వహించిన అనంతరం జెండా ఊపి 7 బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ బస్సులు శ్రీకాకుళం-1, 2 టెక్కలి డిపోలకు చెందిన వివిధ రూట్లకు సర్వీసు అందిస్తాయన్నారు. టెక్కలి - శ్రీకాకుళం -అమలాపురం మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, టెక్కలి - విశాఖపట్నం - ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త ఎక్స్ ప్రెస్, టెక్కలి, విశాఖపట్నం, ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త బస్సు, శ్రీకాకుళం, విజయవాడ మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, శ్రీకాకుళం -విజయనగరం మార్గంలో ఒక ఎక్స్ ప్రెస్, శ్రీకాకుళం - బత్తిలి మార్గంలో ఒక అ÷-దదె ప్లలె వెలుగు, శ్రీకాకుళం ? విశాఖపట్టణం మార్గంలో ఒక అ÷-దదె అల్టా డీలక్స్ బస్సులు ఆయా రూట్లలో ప్రజలకు సర్వీసులు అందిస్తాయన్నారు. ఇందులో మూడు బస్సులు అద్దెవని, నాలుగు బస్సులు ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడిరచారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు బస్సుల సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, పిఎసిఎస్



మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బాగాది శేషగిరిరావు,పిసకాన అజరు కుమార్, కోల లవకుమార్, లాడి శ్రీనివాసరావు, హనుమంతు రామకఅష్ణ, కెల్లి శ్రీరాములు, ఆర్ఎం, శ్రీకాకుళం 1,2 టెక్కలి డిపోల మేనేజర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలపై వైసీపీ గుండాల దాడి

### ఒకరు మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**కాకినాడ, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):**
జిల్లాలోని తుని ప్రాంతంలో వైసీపీ నేతలు బరితెగించారు. కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో కనుమ పండుగ రోజు ఘోరం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తున్న టీడీపీ నేతలపై కొందరు వైసీపీ కార్యకర్తలు విచక్షణా రహితంగా దాడి చేశారు. మాటువేసి మరీ కత్తులు, ఇనుప రాడ్లతో ముగ్గురు వ్యక్తులపై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వైసీపీ నేతల దాడిలో లాలం బంగారయ్య(30) అనే టీడీపీ నేత తీవ్రమైన కత్తిపోట్లతో నేలకొరిగాడు. వెంటనే ఆయన్ను తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్ది నిమిషాల్లోనే మృతిచెందాడు. గాయపడిన ఇద్దరు టీడీపీ నేతలు ప్రస్తుతం.. కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో శ్రీరామ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి ఓ టీడీపీ నేత పుట్టినరోజు వేడుకల నుంచి తిరిగి వస్తుండగా.. సుమారు 20 మంది మంది కలిసి కత్తులు, ఇనుప రాడ్లతో వారిపై దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఘటన తర్వాత గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేపట్టారు. టీడీపీ నేతలపై దాడితో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టీడీపీ నేతలపై దాడి ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.

# ఇక సంగారెడ్డి నుంచి పోటీ చేయను

### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**సంగారెడ్డి, జనవరి17 (క్విక్ టుడే న్యూస్):**
కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాను జీవితంలో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ’ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీని.. నేను సంగారెడ్డికి పిలిచి అవమానించానేమో అని ఫీల్ అయ్యాను. నాకోసం ఆయన సంగారెడ్డికి వచ్చారు. నన్ను గెలిపించాలని గట్టిగా ప్రచారం చేశారు. అంతగా ఆయన ప్రచారం చేసినప్పటికీ ఇక్కడి ప్రజలు నన్ను ఓడిరచారు. నేను చాలా ఆవేదన చెందాను. అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయను’ అని అన్నారు. రాహుల్ గాంధీ నా భుజంపై చేయివేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడిగితే..



నన్ను ఇక్కడి వారు ఓడిరచారు. నా జీవితంలో ఈ ఓటమి మరిచిపోలేనిది. నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు. సంగారెడ్డిలోని మేధావులు, కొందరు పెద్దలు మాత్రమే. రేపటి రోజు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీచేసినా నేను ప్రచారానికి రాను. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తాను. కానీ.. సంగారెడ్డిలో మాత్రం చేయను’ అంటూ జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
ఆదివారం 18 జనవరి 2026
quicktodaynews.com


# సమీపిస్తోన్న మేడారం జాతర


## ఈనెల 28 నుంచి 31వరకు వనదేవతల రాక
## కాకతీయ రాజుతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు
## నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం



ములుగు, జనవరి17 (క్విక్ టుడే న్యూస్): రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన్ర ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, నమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సే
న ల



ధాటికి తట్టుకోలేక వగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్యహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది. ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్ప తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బ తిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్య మవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క - సారలమ్మ జాతరను



అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గిరిజనుల ఆచారం మేరకు ఈ సంప్రదాయ జాతరకు ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. గద్దెలను కొత్తగా నిర్మించింది. ఈ పనులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు.

# గణతంత్ర దినోత్సవ వేళ రాష్ట్రాలకు హై అలర్ట్

## ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం

**న్యూఢిల్లీ, జనవరి17:**



గణతంత్ర దినోత్సవం-2026 సందర్భంగా అన్ని రాష్ట్రాలకు భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐః) హెచ్చరించింది. ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

# కారాగారాలు పరివర్తనాలయాలుగా ఉండాలి

## జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జనవరి 17**



ఒకసారి నేరారోపణ ఎదుర్కొంటూ జైలుకు వచ్చినవారు మళ్లీ అటువంటి నేరాలకు పాల్పడవద్దని సత్ప్రవర్తనతో బుద్ధిగా జీవించాలని జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు శనివారం సాయంత్రం న్యాయమూర్తి మహబూబాబాద్ సబ్ జైలుని త్రైమాసిక తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విచారణ ముద్దాయిలతో మాట్లాడుతూ సామాజిక ఆర్థిక మరియు ఇతర కారణాలతోనైనా న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని వారికి న్యాయసేవాధికార సంస్థ నుండి ఉచిత న్యాయ సహాయం అందుతుందన్నారు. నేరారోపణ ఎదుర్కొంటూ జైలులో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ స్పృహ అనే పథకాన్ని తీసుకువచ్చిందని వివరించారు. ఈ పథకం ప్రకారం విచారణ ముద్దాయిల కుటుంబ సభ్యులకి ఏదైనా న్యాయపరమైన సహాయం అవసరమైనట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ, పారా లీగల్ వాలంటీర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.